بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Full Text of Friday Sermon Hazrat Khalifatul Masih V, 20 March 2026 (Telugu)

## హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విజ్ఞానపూరిత ప్రవచనాల ఆధారంగా ఇహ, పరలోక మేలును యాచించు ఉపదేశం

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20.03.2026 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ. أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ.
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ
نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయ పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

నేడు ఈద్ (పండుగ) ఖుత్బా (ప్రసంగం) కూడా నేను ఇచ్చాను, అందుకే ఇప్పుడు క్లుప్తంగా ప్రసంగిస్తాను. దీని కోసం నేను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి ఒక ప్రవచనాన్ని తీసుకున్నాను, దీనిపై మనం ఎల్లప్పుడూ దృష్టి సారించవలెను. వారిలా ప్రవచించారు.

ఒక విశ్వాసికి ప్రపంచంతో సంబంధాలు ఎంత విస్తృతంగా ఉంటే, అవి అతని ఉన్నత స్థానాలకు కారణమవుతాయి. ఎందుకంటే అతని అసలు లక్ష్యం ధర్మం అయి ఉంటుంది. ప్రాపంచిక సంబంధాల ఉద్దేశ్యం ధర్మం అయి ఉన్నప్పుడు మాత్రమే అవి విస్తృతంగా ఉండటం కూడా మంచిదే అవుతుంది. అనగా ప్రపంచంతో మనకున్న సంబంధాల పరమార్థం ధర్మం మాత్రమే కావలెను. ఇది ఒక విశ్వాసి గుర్తింపు. ప్రపంచం, దాని సంపద మరియు హోదా ధర్మంనకు సేవకులుగా ఉండేవి.

కావున అసలు విషయం ఏమిటనగా ప్రపంచం తనంతట తానుగా ఒక లక్ష్యం కాకూడదు, కానీ ప్రపంచాన్ని సంపాదించడంలో అసలు ఉద్దేశ్యం ధర్మం అయి ఉండవలెను. మీరు ప్రపంచాన్ని సంపాదించినా, మన ధర్మం మెరుగు పడవలెను, మనం ధర్మం కొరకు సేవ చేయవలెననే ఉద్దేశ్యం ఉండవలెను. ప్రపంచాన్ని సంపాదించాల్సింది ధార్మిక శ్రేయస్సు కోసమే తప్ప, తప్పుడు పనులు చేసి మన ఇహలోకాన్ని, పరలోకాన్ని పాడు చేసుకోవడానికి కాదు. మన పరలోకాన్ని మరియు మన ధర్మంను సవరించుకోవడానికి మనం ప్రపంచాన్ని సంపాదించవలెను.

ఇంకా హుజూర్ అలైహిస్సలాం ఇలా ప్రవచించారు. ప్రపంచాన్ని ధర్మనకు సేవకురాలిగా భావించి పొందవలెను. ఉదాహరణకు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్ళడానికి ప్రయాణంలో వాహనాన్ని మరియు దారి ఖర్చులను (సామాగ్రిని) వెంట తీసుకెళ్తాము. అప్పుడు అసలు ఉద్దేశ్యం గమ్యస్థానానికి చేరుకోవడమే అవుతుంది తప్ప, వాహనం లేదా దారిలోని అవసరాలు కాదు. ప్రయాణాన్ని సులభతరం చేయడానికి మనం వెంట తీసుకెళ్ళే ఈ వస్తువులన్నీ, ప్రయాణం సుఖంగా సాగి మనం గమ్యాన్ని చేరుకోవడానికే తప్ప, ప్రయాణంలో వాటితో విలాసాలు అనుభవించడానికి కాదు. ఇదే విధంగా మనిషి ప్రపంచాన్ని సంపాదించవలెను, కానీ దానిని ధర్మంనకు సేవకురాలిగా పరిగణించవలెను. అల్లాహ్ తఆలా మనకు ఈ దుఆ (ప్రార్థన) నేర్పాడు: رَبَّنَآ اٰتِنَا فِى الدُّنۡيَا حَسَنَةً وَّفِى الۡاٰخِرَةِ حَسَنَةً 'రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతౌన్ వ ఫిల్ ఆఖిరతి హసనహ్' అనగా ఓ అల్లాహ్! మాకు ఇహలోకంలోనూ మేలును ప్రసాదించు మరియు పరలోకంలోనూ మేలును ప్రసాదించు.

అల్లాహ్ తఆలా నేర్పిన ఈ బోధనలో ప్రపంచాన్ని ముందు పెట్టాడు. కానీ ఏ ప్రపంచాన్ని? ప్రపంచాన్ని ముందు పెట్టాడు. కానీ ఎందుకు, ఏ ప్రపంచాన్ని పెట్టాడు? ప్రపంచంలోని మేలును, అనగా ఏదైదే పరలోకంలో మేలుకు కారణమవుతుందో అటువంటిది. అటువంటి ప్రపంచాన్ని పొందవలెను. దేని ద్వారానైతే పరలోకంలో కూడా ప్రయోజనం కలుగుతుందో మరియు పరలోకపు మేలులకు ఏది కారణమవుతుందో. అంతే తప్ప పరలోకంలో మనం అవమాన పడాల్సి వచ్చేలా ఉండ కూడదు. పూర్తిగా ప్రపంచంలోనే మునిగిపోతే, మనం అవమానాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది.

వారు అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు. ఈ ప్రార్థనపు బోధన ద్వారా ఒక విశ్వాసి ప్రపంచాన్ని పొందే క్రమంలో పరలోకపు మేలును దృష్టిలో ఉంచుకోవాలని స్పష్టంగా అర్థమవుతుంది. ఇదే సమయంలో ఇహలోకపు మేలు అనే పదంలో, ఒక ముస్లిం విశ్వాసి ప్రపంచాన్ని సంపాదించడానికి అవలంబించాల్సిన అన్ని ఉత్తమ మార్గాల ప్రస్తావన ఉంది. మేలు మరియు మంచితనం మాత్రమే కలిగే ప్రతి మార్గం ద్వారా మాత్రమే ప్రపంచాన్ని సంపాదించండి. అంతేకానీ, తోటి మానవులకు కష్టాన్ని కలిగించే మార్గం గానీ తోటి మనుషుల దృష్టిలో అవమానానికి లేదా సిగ్గుకు కారణమయ్యే మార్గం గానీ ఉండకూడదు. అటువంటి ప్రపంచం నిశ్చయంగా పరలోకపు మేలుకు కారణమవుతుంది. మీకు మాత్రమే కాకుండా మానవాళికి కూడా ప్రయోజనం కలిగే ప్రపంచాన్ని (సంపదను) సంపాదించండి. లోకంలో మీ కోసం, మీ కుటుంబం కోసం లేదా మీ బంధువుల కోసం సిగ్గుచేటుగా మారే పనులు చేయకూడదు. దానికి బదులుగా జీవితం పవిత్రంగా, స్వచ్ఛంగా, పుణ్యం మరియు దైవభీతి మార్గంలో నడిచేదిగా ఉండవలెను. ఎప్పుడైతే జీవితం అలా ఉంటుందో మరియు అటువంటి ప్రపంచాన్ని సంపాదించడానికి మీరు మీ జీవితాన్ని వెచ్చిస్తారో, అప్పుడు అది మిమ్మల్ని ఇహలోకంలోనూ, పరలోకంలోనూ రెండింటిలోనూ గొప్ప ఫలాలతో గౌరవిస్తుంది.

కావున ఈ రోజుల్లో ప్రపంచం సాధారణంగా తన స్వంత ప్రయోజనాలు మరియు స్వార్థాలను నెరవేర్చుకోవడంలో మునిగిపోయింది, వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. మనం దేశాలను చూస్తే, వారికి వారి స్వంత దేశం గురించిన వేదన తప్ప మానవాళి గురించి ఆలోచన లేదు. దీనివల్ల ఈ ప్రజలు తమ వినాశనానికి తామే పునాదులు వేసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మనం అల్లాహ్ తఆలా నుండి ఇహలోక మరియు పరలోక శుభాలను వేడుకోవడంపై దృష్టి సారించవలెను.

మనం మన ఇహలోకాన్ని, పరలోకాన్ని సవరించుకోవడానికి, అన్ని రకాల ఆపదల నుండి రక్షించబడటానికి ఇటువంటి పరిస్థితుల్లో ఈ విషయంపై చాలా ఎక్కువ శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. నేను చెప్పినట్లుగా, ప్రపంచం వినాశనం అనే గోతిలోకి వెళుతోంది. అల్లాహ్ తఆలా మనల్ని దాని నుండి కాపాడుగాక. అల్లాహ్ మనకు మన కర్మలను మెరుగుపరుచుకునే శక్తిని ప్రసాదించు గాక, ఇలాగే నేను ఇందాక ఖుత్బాలో చెప్పినట్లుగా, ఈ విషయంలో ప్రార్థనలు చేసే భాగ్యాన్ని కూడా ప్రసాదించుగాక. అల్లాహ్ తఆలా మనందరికి నిజంగా ఆ శుభాలను పొందే అనుగ్రహం, ఉత్తమ ప్రార్థనలు చేసే శక్తిని ప్రసాదించి, వాటిని స్వీకరించుగాక. (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَن یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔